## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శుక్రవారం 7 ఫిబ్రవరి2025 పేజీలు : 5 వెల : 2.00


## మాకొద్దు ఈ అధ్యక్షుడు..

### 40 వేల మంది ప్రభుత్వ ఉద్యోగుల రాజీనామా



అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగాల కోత విషయం ట్రంప్ ప్రభుత్వ వ్యూహం నెమ్మదిగా ఫలిస్తోంది. గురువారం ది ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్ మెంట్ ఇచ్చిన బై అవుట్ ఆఫర్ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే 40వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ కొలువులకు రాజీనామా చేసేందుకు అంగీకరించినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ కథనంలో తెలిపింది. ఈ విషయాన్ని ఓపీఎం ధ్రువీకరించింది. ట్రంప్ కార్యవర్గం ఊహించిన దానికంటే ఈ సంఖ్య చాలా చిన్నదే. ఇది భవిష్యత్తులో వేగంగా పెరుగుతుందని వెల్లడించింది. బై అవుట్ ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్ మెంట్ నుంచి ఒక మెమో వెలువడింది. ఈ మేరకు ఒక ఈమెయిల్ 20లక్షల మంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాలను వదులుకుంటే 8నెలల జీతం ఇస్తారని అందులో వెల్లడించారు. ఫిబ్రవరి 6వ తేదీ లోపు ఓ నిర్ణయానికి రావాలని ఇందులో తెలిపారు. దీనిని ఎంచుకున్న వారికి సెప్టెంబర్ వరకు పనిచేయకుండానే జీతం పొందవచ్చని చెబుతున్నా. దానికి ఎలాంటి హామీ ఇవ్వలేదని ఉద్యోగ సంఘాలు పెదవి విరుస్తున్నాయి.

## హనుమకొండలో అడ్వకేట్ల ధర్నా...

### ట్రాఫిక్ సీఐ పై కేసు పెట్టాలని డిమాండ్




అడ్వకేట్?పై దాడిచేసిన హనుమకొండ ట్రాఫిక్ సీఐ పై కేసు పెట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం అడ్వకేట్లు ధర్నా చేశారు. వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ల పిలుపుమేరకు అదాలత్ గేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తీగల జీవన్?గౌడ్ మాట్లాడుతూ వరంగల్ బార్ అసోసియేషన్ సభ్యుడైన అడ్వకేట్ గంధం శివ పై ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి ఈనెల 3న రాత్రి కేయూసీ చౌరస్తా సమీపంలో దాడికి పాల్పడ్డాడని, ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా రిసిప్ట్ ఇచ్చి, కేసు నమోదు చేయలేదన్నారు. పీఎస్‌లో దురుసుగా ప్రవర్తించి, కేసు పెట్టకపోవడంతో నిరసనకు దిగినట్లు చెప్పారు. సీఐపై కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ల నాయకులు, అడ్వకేట్లు పాల్గొన్నారు.

## సర్పంచ్ ల ఎన్నికలపై ఎమ్మెల్యేలకు సీఎం

### రేవంత్ రెడ్డి కీలక దిశానిర్దేశం



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ లోని ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సీఎల్పీ సమావేశంలో పార్టీ బలోపేతం, ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షీ ఎమ్మెల్యేలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అత్యధిక గ్రామాలు ఏకగ్రీవం చేసే బాధ్యత ఎమ్మెల్యేలదేన స్పష్టం చేశారు. గ్రామాల్లో హామీల అమలుకు ముందడుగు వేయాలని, సీసీరోడ్లు, ఆలయాలు, నిర్మాణ అనుమతులకు, నిధుల మంజూరు కోసం మంత్రులను కలవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల పదవులను కేటాయించే బాధ్యత ఎమ్మెల్యేలదేనని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీలో కొత్త, పాత నేతలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## 42 ఏళ్ల తర్వాత కాళేశ్వరంలో కుంభాభిషేకం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయంలో అరుదైన కార్యక్రమం జరగబోతోంది. 42 ఏళ్ల తర్వాత ఇక్కడ రుత్వికులు కుంభాభిషేకం నిర్వహించబోతున్నారు. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుంది. 1982 తర్వాత ఈ అరుదైన కార్యక్రమాన్ని కాళేశ్వరంలో నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు సన్నాహాలు చేశారు. తుని తపోవన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంత సరస్వతి స్వామి పర్యవేక్షణలో శతచండీ మహారుద్ర సహిత, సహస్ర ఘటాభిషేకం, కుంబాభిషేకం నిర్వహిస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ఉన్న ఈ ఆలయానికి గోదావరి అవతల మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా విస్తరించి ఉండగా.. మరోవైపున మంచిర్యాల జిల్లా చెన్నూరు ఉంది. దీంతో ఈ కుంభాభిషేకానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండడంతో ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తుంది. దట్టమైన అడవిలో ఉన్న ఈ ఆలయాన్ని సందర్శించేందుకు కాలి బాటన, ఎడ్ల బండ్లపై వెళ్లేవారు. 1970లో కాళేశ్వరంలోని కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి ఆలయ రూపురేఖలు మారిపోయాయి. శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని వెలుగులోకి తీసుకురావాలని శృంగేరి పిఠాధిపతి సంకల్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న కరీంనగర్ ఎమ్మెల్యే జువ్వాడి చొక్కారావును శృంగేరి పీఠాధిపతి పిలిపించుకుని.. క్షేత్ర ప్రాధాన్యతను వివరించి.. ఆలయాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అప్పగించారు. రోడ్లు కూడా లేని కాళేశ్వరానికి రోడ్డు సౌకర్యం కల్పించారు. 42 ఏళ్ల తర్వాత ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన దేవాదాయ శాఖ అధికారులు మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. మూడు నదుల సంగమంగా భాసిల్లుతున్న ఈ క్షేత్రంలో మూడు నదులకు పుష్కరాలు జరిపించే ఆనవాయితీ కొనసాగుతోంది. అయితే 7వ తేదీన ప్రారంభం కానున్న ఈ ప్రత్యేక కుంభాభిషేకం కార్యక్రమం మూడు రోజుల పాటు నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తుల కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులతో పాటు, కాళేశ్వరం క్షేత్రంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


## ఏసీబీకి చిక్కిన ఫుడ్ సేఫ్టీ అధికారి కావ్యరెడ్డి



నాణ్యత లేని గోలి సోడాలు తయారు చేస్తున్నారనే ఆరోపణలతో యజమాని నుంచి లంచం డిమాండ్ చేసిన ఏలూరు ఫుడ్‌సేఫ్టీ అధికారి, ఆఫీస్ అటెండర్‌ను ఏలూరు అవినీతి నిరోధక శాఖ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఏలూరు అభివృద్ధి నిరోధక శాఖ డీఎస్పీ వి. సుబ్బరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు మండలం కాట్లంపూడి గ్రామానికి చెందిన సాయి సుందర్ గోకుల్ అదే ప్రాంతంలో ఊప్స్ గోలీ సోడా కంపెనీ పేరుతో గోలీ సోడాను తయారు చేస్తున్నాడు. గోలి సోడా తయారీలో అధికంగా రసాయనాలు వినియోగిస్తున్నట్లు గుర్తించామనీ ఏలూరు ఫుడ్‌సేఫ్టీ అధికారి దొండపూడి కావ్యరెడ్డి, కార్యాలయ అటెండర్ పుల్లారావు గోకుల్‌కు ఫోన్ చేసి చెప్పారు. గోలీ సోడా విక్రయాలు సాఫీగా సాగాలంటే రూ. 25 వేల లంచం డిమాండ్ చేశారు. ఎట్టకేలకు ఫుడ్‌సేఫ్టీ అధికారికి రూ. 20 వేలు, సహాయకుడికి రూ. 2 వేలు ఇచ్చేందుకు గోకుల్ సిద్ధపడ్డాడు. ఈ నేపథ్యంలో ఫుడ్‌సేఫ్టీ అధికారులు డబ్బులు కోసం వేధించటంతో గోకుల్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం రాత్రి 8. 30 గంటల సమయంలో లంచం సొమ్మును ఫుడ్‌సేఫ్టీ అధికారి డి. వెంకట కావ్య రెడ్డికి, అటెండర్ పులపా పుల్లారావుకు గోకుల్ కార్యాలయంలో అందించాడు. అప్పటికే అవినీతి నిరోధక శాఖ అధికారులు వల పన్ని ఉండటంతో వెంటనే వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. ఫుడ్‌సేఫ్టీ అధికారి కావ్యరెడ్డి, అటెండర్ పుల్లారావు నుంచి రూ. 22 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఫుడ్‌సేఫ్టీ అధికారి వినియోగిస్తున్న కారును తనిఖీ చేయగా లెక్కలు లేకుండా ఆరు కట్టలుగా కట్టి ఉన్న మరో రూ. 87 వేల నగదును గుర్తించారు. మొత్తంగా రూ. లక్షా 9 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఫుడ్‌సేఫ్టీ అధికారి, అటెండర్ ఇంట్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. ఏలూరు ఏసీబీ డీఎస్పీ వీ. సుబ్బరాజు, సీఐలు ఎన్. బాలకృష్ణ, కే. శ్రీనివాస్, రాజమహేంద్రవరం ఏసీబీ అధికారి వాసుకృష్ణ ఉన్నారు.

# ఎన్నాళ్లు ఇలా తిప్పలు తప్పవా..



**జమ్మికుంట, ఫిబ్రవరి 06( మన వార్త ప్రతినిధి సంపత్ ):** మ్యాన్ హెూల్ పై కప్పు శిదిలమై ప్రమదకరంగా మారింది. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని బాలికల పాఠశాల సమీపంలో గల కూడలి వద్ద రోడ్డు మధ్యలో వున్న మ్యాన్ హెూల్ పై కప్పు శిధిలమై గత కొంత కాలంగా ప్రమాదకారంగా తయారైంది. మున్సిపల్ సిబ్బంది బారి కేడ్ ను రక్షణగా పెట్టి చేతులు దులుపుకున్నారు. నెలలు గడుస్తున్నా నూతన పై కప్పు అమర్చడంలో అలసత్వం వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి ,పగలు రద్దీగా ఉండే ప్రదేశం కావడంతో ప్రమాదం జరిగితే బాద్యులు ఎవరని స్థానిక ప్రజలు, వాహన దారులు ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి ప్రమాదం జరగక ముందే నూతన పై కప్పు అమర్చి సమస్య పరిష్కరించాలని అధికారులను కోరుతున్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గాలిపల్లి యువకుడు ఎంపిక



**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 06 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామానికి చెందిన రాగిరి హర్షవర్ధన్ సీనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనాడు. ఇటీవల జిల్లా స్థాయి జిల్లా స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికై తేది ఈనెల 4నుండి7 వరకు ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలలో పాల్గొంటున్న యువకున్ని గాలిపల్లి ఈతరం యూత్ అధ్యక్షులు జి. నరేష్ కార్యదర్శి సాయిగణేష్ ఈ తరం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎంద్ర నారాయణ ఉపాధ్యక్షులు గౌడ సంతోష్,బట్టు విజయ్ సంఘ సభ్యులు,సీనియర్ క్రీడా కారులు మరియు గ్రామస్తులు హర్షవర్ధన్ ను అభినందించారు.

# యువతి వివాహానికి బి.టి.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 06 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన బత్తిని స్వరూప-ఎల్లయ్య కూతురు సాత్విక (రేవతి)మనోజ్,వివాహనికి గురువారం రోజున 10 వేల రూపాయల విలువగల టేకు మంచాలను బీ.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతి రెడ్డి అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకి ఎల్లప్పుడూ సహాయం అందజేస్తామన్నారు. ఈ సహాయ సేవ శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవ ప్రతినిధులు,నాయకులు మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు చల్ల నారాయణ,సింగరి శ్రీనివాస్ బొల్లం పరుశరాములు,వొల్లాల వెంకటేశం గౌడ్,అక్కెం నాగరాజ్,బొల్లం శ్రీనివాస్,బత్తిని రాజు,గజ్జల శ్రీనివాస్,మోడీ రాజేష్,సింగరి రాజయ్య,చిట్టి సీతారాం రెడ్డి,ధారవేణి పరుశరాములు,రెడ్డివాడ శ్రీనివాస్ తదితరులు నూతన వధువును ఆశీర్వదించినారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామివారికి తిరుప్పావడ సేవ....



**-కన్నుల పండువగా వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ....**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో ఉదయం స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా గురువారం రోజు కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా స్వామివారికి జరిపే అన్న కూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం రోజు నైవేద్య సమయంలో తిరుప్పావడ సేవ జరగడం విశేషం. స్వామి వారికి సుమారు 450 కిలోల అన్న ప్రసాదం అనగా లడ్డు , వడ , తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేద మంత్రాలతో అర్చించి కర్పూర మంగళ హారతులు సమర్పించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీవారి కల్యాణ మహెూత్సవాన్ని కన్నుల పండుగగా తిలకిస్తారు. స్వామి వారి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. నేడు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణ తెలిపారు.

# ఆర్ బి ఎస్ కే సమీక్షా సమావేశం

**-పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు డీఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధ్యక్షతన మరియు డీఎంహెచ్ఓ డా. మనోహర్ సమక్షంలో ఆర్ బి ఎస్ కే బృందాలతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో ఆర్బీఎస్కే ప్రోగ్రాం యొక్క అన్ని అంశాలను సమీక్షించడంతో పాటు , పలు కీలక సూచనలు ఇవ్వడం జరిగింది. (1):- ఆర్బీఎస్కే బృందాలు రక్తహీనత (అనీమియా) గల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. (2):- క్రానిక్ రోగాలకు సంబంధించిన లైన్ లిస్ట్‌ను సిద్ధం చేయాలి. (3):- కళ్ల పరీక్షల మొదటి మరియు రెండవ దశల అమలును సమీక్షించాలి. (4):- ప్రతి పాఠశాలలో హేమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి , హెచ్ బీ టెస్టింగ్ రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు , ఆర్బీఎస్కే బృంద సభ్యులు , ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# రాజన్నసిరిసిల్లా జిల్లాలో బీసీ సాధికారిత సంఘం బలోపేతం కొరకు మండల కమిటీల నియామకం




**వేములవాడ ఫిబ్రవరి 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణంలోని ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయం లో గురువారం రోజున పొలాస నరేందర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు అధ్యక్షతన జరిగిన ,జిల్లా బీసీ సాధికారిత సంఘం సమావేశంలో రాజన్న సిరిసిల్లా జిల్లాలోని బీసీ సాధికారిత మండల కమిటీలను ,మండలాలవారిగా మండల అధ్యక్షులను మరియు ప్రధాన కార్యదర్శులను ప్రకటించి వారికి నియామక పత్రాలు అంధజేసి వారినీ మర్యాదపూర్వకంగా రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో కొండ దేవయ్య మాట్లాడుతూ జిల్లాలో బీసీ సాధికారిత సంఘం పటిష్టవంతంగా ఉండుటకు గాను,బీసీలను ఐక్యపరుచుటకు గాను,బీసీల సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయుటకై జిల్లాలో మండ లాల వారిగా మండల అధ్యక్షులను, ప్రధాన కార్యదర్శులను నియమించడం జరిగిందని దేవయ్య అన్నారు. రాజన్న సిరిసిల్లా జిల్లాలోనే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటుగా, ఉత్తర తెలంగాణ జిల్లాలలో బీసీ సాధికారిత సంఘంను బలో పే తం చేస్తామని కొండ దేవయ్య అన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికపై రిజర్వేషన్లు కల్పించాలన్న ,బీసీలకు రాజ్యాధికారం రావాలన్న, రోజు,రోజుకు అంతరించిపోతున్న కుల చేతి వృత్తులకు కాపాడుకోవాలన్న,బీసీ కులాలకు కులవృత్తుల ద్వార పూర్వవైభవం రావడం కొరకు బీసీలు ఐక్యంగా శ్రమించాల్సిన అవసరం ఎంతో ఉన్నదనీ,ఆ సమయం ఆసన్నమైందని పొలాస నరేందర్ బీసీ సంఘాలకు పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ కుల సర్వే పారదర్శకంగా,పటిష్టవంతంగా, సృజనాత్మకంగా ,సంపూర్ణంగా,జరుగనందున మళ్లీ సర్వే చేయించాలని ప్రభుత్వాన్ని నరేందర్ కోరారు. జగిత్యాల జిల్లా బీసీ సాధికారిత సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలుగా పూడూరు గ్రామానికి చెందిన గాదె శ్రావంతిని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసి,సన్మానించడం జరిగింది. సమావేశంలో పాల్గొన్నవారు. తీగల శేఖర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, గాదె శ్రావంతి జగిత్యాల చేను జిల్లా మహిళ అధ్యక్షురాలు,గుజ్జెల శివరాం జిల్లా యువత ప్రధాన కార్యదర్శి,ఇల్లందు వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి, రౌతు స్వప్న,సిరిగిరి గాయిత్రి,పావని గౌడ్,అనురాధ ,కుంభం రవీందర్,ఉయ్యాల భూమయ్య, చేను హెలపతి తో పాటుగా తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఆర్టిఐ కమిషనర్ లను నియమించాలి



**-సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం...**

**-తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ కట్టెకోల ఏకగ్రీవంగా ఎన్నిక...**

**వేములవాడ ఫిబ్రవరి 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ కట్టెకోల ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్. చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్‌టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గోపీనాథ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు. మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి,పందుల రాజు గౌడ్, కె.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు....




**-ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పి ఓ ఎస్ హెచ్ చట్టంపై సిబ్బందికి అవగాహన...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యదాద్రి భువనగిరి , అనంతారం మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బి. సి వెల్ఫేర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత విద్యార్థులకు బాలల హక్కులు , లీగల్ సర్వీసెస్ యూనిట్ చిల్డ్రన్ , మాదక ద్రవ్యాల వలన దుష్ఫలితాలు సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించారు. తదుపరి ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులకు పి ఒ ఎస్ హెచ్ చట్టంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అలాగే పాఠశాలలో వసతులు , భోజనము పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ , సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. గురువారం రోజు జిల్లా వ్యాప్తంగా సేవలు అందిస్తున్న పారా లీగల్ వాలంటీర్ల సేవలను సమీక్షించి తగు సూచనలు చేశారు.

# ఇక నుంచి టోల్ ఛార్జీలు ఏడాదికి 3000..




**-15 సంవత్సరాల లైఫ్‌టైమ్ కి 30000..**

**-త్వరలో అందుబాటులోకి రానున్న కొత్త టోల్ చార్జీలు...**

**-యాదాద్రి టోల్ ప్లాజా మేనేజర్ తేజు నెడోక ప్రకటనలో వెల్లడి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి**

నేషనల్ హైవేలపై తరచూ ప్రయాణం చేసే ప్రైవేట్ కారు యజమానులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పబోతుంది. వీరి కోసం ఏడాదికి రూ. 3000 , 15 ఏళ్లకు రూ. 30000తో పాసులు తీసుకురాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ మొత్తాన్ని ఒకేసారి చెల్లించాలి. వీటితో దేశంలోని ఏ జాతీయ రహదారిపైనైనా ఎన్నిసార్లైనా తిరగొచ్చు. ప్రస్తుతం నెలకు రూ. 340 పాసుతో ఒక టోల్ ప్లాజాలోనే వెళ్లాలనే రూల్ ఉంది. కొత్త విధానం ప్రకారం నెలకు రూ. 250 చెల్లిస్తే చాలు. ఇప్పటికే ప్రతి కారులో ఫాస్ట్ ట్యాగ్‌లను ఇచ్చినందు వలన కొత్తగా పాస్‌లు జారీ చేయాల్సిన అవసరం లేకుండా వీటిమీదే పాస్‌లను ఇచ్చే అవకాశం ఉందని హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి యాదాద్రి టోల్ ప్లాజా మేనేజర్ తేజు నెడోక ప్రకటనలో వెల్లడించారు.

## డ్రోన్ ద్వారా జిల్లా ఆసుపత్రికి శాంపిల్స్...



**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జూలూరు ఉప కేంద్రంలో క్షయ నిర్మూలనలో భాగంగా ఐసిఎంఆర్ ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా స్ఫూటం (కళ్ళే లేదా తెమడ్డ) శాంపిల్స్ భువనగిరి జిల్లా ఆసుపత్రికి పంపించడం జరిగింది. ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ ప్రాజెక్టులో భాగంగా మండలంలో గురువారం రోజు లాంచనంగా డ్రోన్ సేవలను ప్రారంభించడం జరిగింది. భారత దేశంలో టీబీ నిర్మూలన లక్ష్యంగా దేశంలో నాలుగు రాష్ట్రాలలో ఒక్కొక్క కేంద్రంలో ఈ కార్యక్రమం ను పైలట్ ప్రాజెక్టుగా నిర్వహించడం జరుగుతుంది. ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ బీబీనగర్ వారి సహకారంతో మండలంలో నేడు డ్రోన్ సేవలు ప్రారంభించడం జరిగింది. ఈ సేవలో ఈ సేవలు మండలంలో నిర్ధారించిన ప్రణాళిక ప్రకారం అన్ని గ్రామాలలో అందుబాటులోకి త్వరలో రానున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి చౌటుప్పల్ డాక్టర్ యశోద , మండల వైద్యాధికారిని డాక్టర్ శ్రీవాణి , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోతా రెడ్డి , హెల్త్ ఎడ్యుకేటర్ వసంత , ఆరోగ్య ఉప కేంద్రం జూలూరు ఆరోగ్య కార్యకర్తలు భవాని , సంధ్యారాణి , టి బి నోడల్ పర్సన్ ఎంఏ బేగ్ , లక్ష్మణ్ , బాబుతో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుకునూరు పల్లి ఎంపిడిఓ రాంప్రసాద్ కు ఘన సన్మానం



**గజ్వేల్ ఫిబ్రవరి 06(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలానికి నూతనంగా వచ్చిన ఎంపీడీవో రాంప్రసాద్ ను భారతీయ జనతా పార్టీ కుకునూరుపల్లి మండల అధ్యక్షులు అనుమల సంపత్ రెడ్డి గురువారం చిన్న కిష్టాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో చిరు సన్మానం చేయుడం జరిగింది అనంతరం చిన్న కిష్టాపూర్ గ్రామంలో పలు సమస్యల మీద చర్చించడం జరిగింది ఇందులో భాగంగా వీధి లైట్స్ నిర్వహణ మరియు పారిశుద్య నిర్వహణ , మిషన్ భగీరథ వాటర్ సప్లై సమస్యలపై చర్చించడం జరిగింది , అనంతరం ఎంపీడీవో రాంప్రసాద్ మాట్లాడుతూ అతి తొందరలో గ్రామ సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సంతోష్ చారి, జైపాల్ రెడ్డి , మరియు భారాసా నాయకులు రాజా గౌడ్,శ్రీకాంత్ రెడ్డి సంతోచారి , భారతీయ జనతా పార్టీ మండల కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళా లో పాల్గొన్న గజ్వేల్ వైశ్య నాయకులు



**గజ్వేల్ ఫిబ్రవరి 06(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహాకుంభమేళాలో గురువారం పాల్గొన్న గజ్వేల్ వైశ్య నాయకులు, ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ మాట్లాడుతూ మహా కుంభ మేళా త్రివేణి సంగమం వద్ద పవిత్ర స్నానాలు చేయడం సంతోషంగా ఉందని, గంగమ్మ తల్లి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు,ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నేతి శ్రీనివాస్ పావని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షులు కైలాస ప్రభాకర్ పద్మ, గోలి సంతోష్ మమత, గోలి కుమార్ లక్ష్మి, దుబగుంట ప్రభాకర్ స్వరూప, నేతి లక్ష్మీ నరసయ్య పద్మ, దొంతుల సత్యనారాయణ మేఘమాల దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుతల రామాయణం మాస్టారు ఆకస్మిక మృతి...

**-పలువురి సంతాపం....**




**హుజురాబాద్:ఫిబ్రవరి 06( మన వార్త ప్రతినిధి):**

గత పాతికేళ్ల క్రితం చిరుతల రామాయణం అంటే గ్రామీణ ప్రాంతాలలో ఎంతో క్రేజీ ఉండేది. అలాంటి చిరుతల రామాయణం గ్రామీణ ప్రజలకు అలవోకగా నేర్పి ఎందరో కళాకారులను తీర్చిదిద్దిన హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీపాద చంద్రయ్య చిరుతల రామాయణం గురువు గుండెపోటుతో రెండు రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందారు. ఆ విషయం తెలియగానే చిరుతల రామాయణం నేర్చుకున్న అతనికి శిష్యులు అతని అభిమానులు ఆయన అంత్యక్రియలో పాల్గొనడం కాక ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. చంద్రయ్య చిరుతల రామాయణాన్ని కళ్ళకు కట్టినట్టుగా నాటి రామాయణాన్ని ప్రజలకు ప్రదర్శించి భక్తి పారవశ్యంలో మునిగి పోయేలా చేసేవారు అనడంలో అతిశయోక్తి లేదు. ఆయన పౌరాణిక నాటక కళారంగాన్ని అతని వారసత్వంగా పెద్ద కుమారుడైన రమేష్ కలలను నేర్చుకున్నాడు. అంతేగాక డోలక్ వాయించడంలో ఎంతో నేర్పరి. ఆయన అనేకచోట్ల భజన పోటీలకు వెళ్లి తన డెవలప్ విన్యాసాన్ని ప్రదర్శించి జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో బహుమతులు అందుకున్నారు. రమేష్ తండ్రి చంద్రయ్య మృతి చెందడన్న విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు మేకల తిరుపతి, బిజెపి సీనియర్ నాయకుడు మోతి తిరుపతి, సీనియర్ జర్నలిస్టు మండల యాదగిరి, ఆ గ్రామం మాజీ సర్పంచ్ లు, వివిధ పార్టీల నాయకులు, సీనియర్ కళాకారులు, జర్నలిస్టులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

# విద్యార్థి తలుపు తట్టిన జిల్లా కలెక్టర్....



**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 06 / మన వార్త జిల్లా ప్రతినిది,** పదవ తరగతి పరీక్షలు దగ్గర పడటంతో తెల్లవారుజామునే ఓ విద్యార్థి చదువుకుంటున్నాడు. ఇంతలో తలుపు తట్టిన శబ్దం వినిపించడంతో తలుపు తెరిచాడు. ఎవరంటూ ప్రశ్నించాడు. నేను మీ కలెక్టర్ ని అంటూ పరిచయం చేసుకున్న వ్యక్తి ఎలా చదువుతున్నావు అంటూ ఆరా తీశాడు.. తన ఇంటికి జిల్లా కలెక్టర్ రావడం ఏంటని ఆ కుర్రాడు షాక్ అయ్యాడు. ఇంతకీ ఏం జరిగిందంటే.. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాలనలో తనదైన ముద్ర వేశారు. ఎప్పటికప్పుడు తనిఖీలతో జిల్లా యంత్రాంగాన్ని హడలెత్తిస్తున్నారు. అదే సమయంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న ఆయన విద్య కోసం ప్రత్యేకంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. తరచూ ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ ఉపాధ్యాయుల పనితీరు విద్యార్థుల ప్రతిభను తెలుసుకుంటున్నారు. తరగతి గదిలో చాక్ పీస్ పట్టి విద్యార్థులకు పాఠాలను కూడా బోధిస్తున్నారు. హాస్టల్లో విద్యార్థులకు అందుతున్న ఆహారంపై ప్రత్యేక దృష్టిని సారించారు. ప్రభుత్వ ఆస్తులను ఆకస్మిక తనిఖీ చేస్తూ ఆహార మెనూను పరిశీలిస్తున్నారు. నాణ్యమైన ఆహారం అందించని ఉపాధ్యాయులు , సిబ్బందిని సస్పెండ్ కూడా చేయడం జరిగింది. తనతో పాటు జిల్లా అధికారులు ప్రభుత్వ హాస్టల్లో నిద్రించేందుకు హాస్టల్ నిద్ర కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. తాజాగా కలెక్టర్ హనుమంతరావు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. హాస్టల్ నిద్ర కార్యక్రమంలో భాగంగా నిన్న రాత్రి సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో నిద్రించారు. తెల్లవారుజామున 5:30 గంటలకు ఇలాంటి సమాచారం లేకుండా ఆయన శేరి గూడెంలో పదవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థి ఇంటి తలుపు తట్టారు. ఇంటి తలుపు తీసిన విద్యార్థి భరత్ చంద్ర చారితో తాను జిల్లా కలెక్టర్ ను అని పరిచయం చేసుకున్నాడు. దీంతో ఆ విద్యార్థి కలెక్టర్ ను చూసి అవాక్కయ్యాడు. భరత్ చంద్ర చారికి తండ్రి లేకపోవడంతో తల్లి కష్టపడి చదివిస్తుంది. కుటుంబ ఆర్థిక స్థితిగతులు పదవ తరగతి పరీక్షల కోసం ఎలా చదువుతున్నాడని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి అనేది విద్యార్థికి మైలురాయి లాంటిదని , కష్టపడి చదువు కోవాలని విద్యార్థికి కలెక్టర్ సూచించారు. పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యే వరకు సొంత డబ్బులను ఇస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఫిబ్రవరి నెల కు సంబంధించి 5 వేల రూపాయలను విద్యార్థి భరత్ చంద్ర చారికి అందించారు. చదువుకునేందుకు స్టడీ చైర్ తో పాటు రైటింగ్ ప్యాడ్ కలెక్టర్ అందించారు. విద్యార్థులు చదువు కోసం తల్లిదండ్రులు కష్టపడుతుంటారని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మీ అమ్మ.. నిన్ను కష్టపడి చదివిస్తున్నందుకు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి వారికి సంతోషాన్ని ఇవ్వాలని కోరారు. తన ఇంటికి కలెక్టర్ రావడం , ఉదయాన్నే తలుపు తట్టడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థి భరత్ చంద్ర చారి ఆనందం వ్యక్తం చేశాడు. మొదట తాను ఆశ్చర్యానికి గురయ్యానని నమ్మలేకపోతున్నానని చెప్పాడు. తనకు పోలీస్ అధికారి కావాలనే ఉందని కష్టపడి సాధిస్తానని , మా ఇంటికి కలెక్టర్ రాకతో తనలో ఆత్మవిశ్వాసం పెరిగిందని భరత్ చంద్ర చెప్పాడు. తన కొడుకును ప్రోత్సహించడం పట్ల జిల్లా కలెక్టర్ ను విద్యార్థి తల్లి విజయలక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గురుకుల బాలిక మృత దేహాన్ని పరిశీలించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**ఫిబ్రవరి 6 మన వార్త ప్రతినిధి**

బాలిక ఆత్మహత్య చేసుకునే వరకు ఏం చేస్తున్నారంటూ హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన గోలి శ్రీనివాస్ రెడ్డిబాలిక మృతి చాలా బాధాకరమన్న గోలి శ్రీనివాస్ రెడ్డిలి బాలనగర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న వెల్దండ మండలం చుక్కనపల్లి గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థిని ఆరాధ్య మృతి చెందడంచాలాబాధాకరమైన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.బాలిక మృతి చాలా కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాల్నగర్ లో మృతి చెందిన విద్యార్థిని మృతదేహాన్ని ఆయనపరిశీలించారు.అనంతరం హాస్టల్ వద్దకు వెళ్లి ఆత్మహత్య చేసుకున్న గదిని పరిశీలించారు. హాస్టల్ సిబ్బందితో మాట్లాడారు.. విద్యార్థినిలు ఆత్మహత్య చేసుకునే వరకు సిబ్బంది ఏం పని చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. విద్యార్థినులనుకన్నబిడ్డలాగాచూసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.. బాలిక ఆరాధ్య మృతి పై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డీఎస్పీ వెంకటేశ్వర్ల కు గోలి శ్రీనివాసరెడ్డి సూచించారు. బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఆయన వెంట వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ నిరంజన్, బీఆర్ఎస్ నాయకులు ఆనంద్, నాగయ్య, ప్రసాద్ , రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు జంగయ్య తదితరులు ఉన్నారు.

## తెలంగాణ భవన్ లో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ప్రెస్ మీట్...



**-బీర్ల ఆయిలయ్య భూ కబ్జాలు ఒక్కొక్కటిగా బయట కొస్తున్నాయి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి**

హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆలేరు మాజీ శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత పాల్గొని మాట్లాడుతూ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య భూ కబ్జాలు ఎపిసోడ్ లుగా బయటకు వస్తున్నాయన్నారు. గతంలో కొలనుపాకలో భూ కబ్జా బాగోతం బయట పెట్టాం. తాజాగా ఆలేరు రెవెన్యూ తండాలో బీర్ల ఆయిలయ్య భూ దందాలకు తెరలేపాడు. 1996 లో 16 ఎకరాలు కొందరు ఎస్టీ లకు అసైన్డ్ భూములు కేటాయించారు.అందులో రెండు ఎకరాల భూమిని ఇద్దరు వ్యక్తులకు అమ్మారు. అందులో కొన్ని ఎకరాలు నవంబర్ 2024 లో కుమార స్వామి , బాలరాజు అనే వ్యక్తులకు జి పి ఏ చేయడం జరిగిందన్నారు. కుమార స్వామి ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య డ్రైవర్ కాగా...బాలరాజు అయన పీ ఏ వారిద్దరి పేరిట జి పి ఏ అయిన కొన్ని రోజులకే ఆ భూములను అమ్మేయడం జరిగింది. అసైన్ మెంట్ భూములు అమ్మడానికి కొనడానికి వీలు లేదు అలాంటపుడు ఆలేరు ఎమ్మెల్యే అసైన్ మెంటు భూములతో వ్యాపారం ఎలా చేస్తారు..? అని గొంగిడి సునీత ప్రశ్నించారు. ఆ భూములు కొన్న వారు కూడా ఆయిలయ్య బంధువులే కావడం విశేషం. ఎమ్మెల్యే ఆయిలయ్య బంధువులు కొన్న భూములకు డిసెంబర్ లో నాలా కన్వెర్షన్ కూడా చేయడం జరిగింది. వెంటనే ఈ సేల్ డీడ్స్ రద్దు చేసి అసలైన హక్కుదారులైన గిరిజనులకు భూములు తిరిగి అప్పగించాలి..చదువురాని అమాయక గిరిజనుల భూములపై ఎమ్మెల్యే కన్నేసి భూ దందా చేస్తున్నారని ఆలేరు మాజీ ప్రభుత్వ విప్ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మండిపడ్డారు. బీ ఆర్ ఎస్ నేతలపై చిన్న చిన్న అంశాల పై కేసులు పెట్టే ప్రభుత్వం బీర్ల ఆయిలయ్య విషయంలో చోద్యం చూస్తుందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ఏ తప్పు చేసినా చర్యలు ఉండవా..? అసైన్ మెంట్ , సీలింగ్ భూములను అక్రమంగా కొంటూ భూ దందా చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య పై చర్యలు తీసుకోవాలి. త్వరలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి భూ దందాల ఆయిలయ్య పై చర్యలు తీసుకోవాలని కోరుతాం.ఆయిలయ్య పై చర్యలు తీసుకోక పోతే బీ ఆర్ ఎస్ కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తామన్నారు.సీఎం రేవంత్ బాటలోనే బీర్ల ఆయిలయ్య పోకడలు ఉన్నాయి. భూ దందాల్లో సీఎం రేవంత్ నీ ఆయన ఎమ్మెల్యేలు ఫాలో అవుతున్నారు. యధా రాజా తదా ప్రజా అన్నట్టు వ్యవహారాలు నడిపిస్తున్నారు. బీర్ల ఆయిలయ్య భూ దందాలు మరికొన్నింటిని త్వరలోనే బయట పెడతానని ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు.

## దేశ సంపదను కార్పొరేట్ లకు దోచిపెట్టే బడ్జెట్



**-సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతుల దహనం...**

**హసన్ పర్తి ఫిబ్రవరి 06(మనవార్త ప్రతినిధి):** భారత పార్లమెంటులో ఇటీవల దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారాం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టే విధంగా ఉందని హసన్ పర్తి మండల సీపీఐ (ఎం ) పార్టీ కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు అన్నారు. గురువారం సీపీఐ (ఎం) పార్టీ హసన్ పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్రగట్టుగుట్ట వద్ద కేంద్ర బడ్జెట్ పత్రాలను దహనం చేసి,నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ దేశ జనాభాలో అత్యధికంగా 90 శాతం మంది ప్రజలు దేశ సంపద సృష్టికర్తలైన కార్మికులకు, వ్యవసాయ కార్మికులకు, రైతులకు బడ్జెట్లో అన్యాయం జరిగిందని అన్నారు.ఈ బడ్జెట్ పేదలపై పన్నులు వేసి అతికొద్ది మంది కార్పొరేట్లకు దేశ సంపదను దోచి పెట్టే బడ్జెట్ అని విమర్శించారు.బడ్జెట్ సమావేశాల్లో సంపద సృష్టికర్తలకు వాటా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేకపోతే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు నాంపల్లి మౌనిక,కార్మిక సంఘం నాయకులు అయినాల రామలింగేశ్వర రావు,సీపీఐ(ఎం) నాయకులు శంకర్,సామి,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యనే...



**–కాంగ్రెస్ ఖాతాలో మరో రైతు బలి...**

**ములుగు జిల్లా ఫిబ్రవరి06(మనవార్త ప్రతినిధి** )25 లక్షల నష్టపరిహారం, ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి అని ఏనుగుల రాకేష్ రెడ్డి డిమాండ్ .ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం కు చెందిన నాగేశ్వర్ రావు తనకు, తన గ్రామస్థులకు ఇళ్ళు రాలేదన్న మనస్తాపం తో గ్రామసభలో పురుగుల మందు తాగి పది రోజులకు పైగా చావుబతుకుల్లో కొట్టుమిట్టాడి నిన్న రాత్రి మరణించడం చాలా బాధాకరం.చికిత్స పొందుతున్న నాగేశ్వర్ రావును నిన్న ఉదయం నేను ఆసుపత్రిలో పరామర్శించాను, డాక్టర్లతో మాట్లాడి మెరుగైన చికిత్స ఇవ్వాలని కోరాను.వాళ్ళ కుటుంబసభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పాను. తరువాత రాత్రికి రాత్రే ఇలా మరణించడం మనసును కలచివేసింది.తన కోసం కాకుండా తన వాళ్లకు ఇళ్ళు రాలేదని మరణించడం తనకు సమాజం పట్ల ఉన్న ఆవేదనకు, ఆలోచనకు అద్దం పడుతుంది. ప్రభుత్వం మూర?త్వం వలన ఇలా ఎంతో మంది తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. వాళ్ళ ఆశలు అడియాశలు అవుతున్నాయి. ఇది ఆత్మహత్య కాదు. ఇది ప్రభుత్వం చేసిన హత్యగానే పరిగణించాలి. ప్రభుత్వం ఇచ్చిన హామీని సరైన పద్ధతిలో అమలు చేసి ఉంటే నాగేశ్వర్ రావు మరణించే వారు కాదు.మంత్రి సీతక్క సొంత నియోజకవర్గానికి చెందిన నాగేశ్వర్ రావు ఆత్మహత్యయత్నం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉంటే కనీసం పరామర్శించకపోవడం కనీసం స్పందించకపోవడం దురదృష్టకరం.ప్రభుత్వం కనీసం ఒక 25 లక్షల నష్టపరిహారం అందించాలి. వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

## స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలి



**–భారత రాష్ట్ర సమితి నాయకులకు కార్యకర్తలకు...**

**–హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపు333**

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 6 (మన వార్త ప్రతినిధి )**

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రం లోనీ ఎస్ ఎమ్ ఆర్ గార్డెన్ లో ఎల్కతుర్తి మండల పరిధి భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ.. నాయకులు నిత్యం ప్రజల్లోనే ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని, ప్రజలకు అండగా నిలవాలని అలాగే పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నాయకులంతా సమన్వయంతో పని చేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు పని చేయాలని కోరారు, అందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని అన్నారు ,రాబోయే స్థానిక ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అని సతీష్ కుమార్ అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తిఫిబ్రవరి 6 మన వార్తా ప్రతినిధి.**

డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇంటి తాళాలు ఇచ్చిన కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్.కల్వకుర్తి పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా నిరూపయోగంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ లు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో రూ.2 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి విద్యుత్, మంచి నీటి సమస్య,కలరింగ్ వేయించడంజరిగింది.గురువారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ లబ్దిదారులకు ఇళ్ళ తాళాలను అందజేశారు.త్వరలో రాష్ట్ర మంత్రి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తో సభ ఏర్పాటు చేసి ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు శానవాజ్ ఖాన్, చిన్న రాంరెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఎజస్, గోరటి శ్రీనివాసులు, హన్మనాయక్, చిన్న, నాయకులు మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాని యాదవ్, జమ్ముల శ్రీకాంత్ పడకంటి వెంకటేష్ దున్న సురేష్ లబ్దిదారులు తదితరులు ఉన్నారు.

## విజయ డైరీ పాడి ఉత్పత్తిదారుల ఆవేదన...

**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 06 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండలంలో విజయ డైరీ పాల ఉత్పత్తిదారులకు గత సంవత్సరం నుండి సరైన బిల్లులు ఇస్తలేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ సిరిసిల్ల జిల్లా మేనేజింగ్ డైరెక్టర్ గారికి పాడి ఉత్పత్తిదారుల ఆవేదన తేదీ ఒకటి ఒకటి 2024 సంవత్సరము నుండి పాల బిల్లును సరిగా చెల్లించడం లేదు ఇప్పటికి కూడా మూడు బిల్లులు పెండింగ్లో ఉన్నాయి తొమ్మిదవబీ 11వ బిల్లులు మరియు జనవరి 25వ బిల్లు కూడా పెండింగ్ అవుతుంది.50 వేల కోట్ల రూపాయలు రిలీజ్ చేసినామని పత్రికా ప్రకటన తెలిపినారు మరియు టీవీలో కూడా చెప్పినట్టుగా ఉంది ఇంతవరకు ఏమైనట్టు పై రూపాయలు ఇస్తామని అంటున్నారు నాలుగు రూపాయలు బోనస్ జమ చేసి ఇస్తామన్నారు ఇంతవరకు ఏదీ లేదు.ఇప్పటికైనా దయచేసి పాడి రైతుల యొక్క బాధలు అర్థం చేసుకొని సకాలంలో వారి డబ్బులు చెల్లించగలరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలాగే కొనసాగితే రైతులు వేరే ప్రైవేటు డైరీలకు వెళ్తామని అనుకుంటున్నారు. ఇప్పటికైనా దయచేసి ఉత్పత్తిదారులకు సకాలంలో బిల్లులు పంపిస్తారని ఆశిస్తున్నాము అని ఆవేదన వ్యక్తం చేస్తూ విజయ డైరీ పాడి రైతులు తెలియజేశారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు ప్రచార రథయాత్ర కు ఘన స్వాగతం



**కల్వకుర్తి ఫిబ్రవరి 6 మనవార్త ప్రతినిధి**

**–నాగర్ కర్నూల్ జిల్లా మిడ్జిల్ మండలం ప్రజలు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులులి...**

**–ఆటపాటలతో ఆకట్టుకుంటున్న రాష్ట్ర కోఆర్డినేటర్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇంచార్జ్ లిడాక్టర్ డప్పు స్వామి...**

నాగర్ కర్నూల్ జిల్లా మందే మాదిగల గుండె చప్పుడు మాన్యశ్రీ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం లక్ష డబ్బులు వెయ్యి గొంతులు రథయాత్రకు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు మిడ్జిల్ మండలం కొత్తపల్లి మరియు బోయిన్ పల్లి గ్రామంలో 30వ ఘన స్వాగతం పలికారు వెయ్యి గొంతులు లక్ష డప్పుల రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డప్పు స్వామి మాట్లాడుతూ మాదిగ ప్రజలారా.. మన డప్పు, మన పాట ఇప్పటివరకు ఎన్నో ఉద్యమాలకు ప్రాణం పోశాయి, ప్రతి ఉద్యమానికి నడక నేర్పాయి, మన ఆట పాటలే ఉద్యమాలకు అంతిమ విజయాన్ని అందించాయి అందుకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమమే సజీవ సాక్ష్యం, ఇప్పుడు మన జాతి విముక్తి కోసం మనం పాడే పాటలతో జాతిలో చైతన్యాన్ని పెంచి మనం కొట్టే డబ్బులతో ప్రతి గుండెను తట్టి లేపి మన జాతి సంస్కృతిక వారసత్వ పోరాటం ద్వారా జాతిని గెలిపించే దిశగా నడిపించాలి. ఆ గురుతరమైన బాధ్యత మన కళా నేతల మీద ఉంది ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారానే మన జీవితాలు అలాగే మన బిడ్డల జీవితాలు రాబోవు తరాల మన పిల్లల జీవితాలు కూడా బాగుపడతాయని సద్దుద్వేషంతో మూడు దశాలుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మనం ఉద్యమిస్తేనే ఉన్నాం అయితే గత 75 సంవత్సరాలుగా ఏకపక్షంగా ఎస్సీ రిజర్వేషన్లలో వారి జనాభాను మించి రిజర్వేషన్ల ఫలాలు పొంది అన్ని రంగాలలో ఎదిగిన మాల కులంలో కొంతమంది స్వార్థపరులు ఎస్సీ వర్గీకరణకు అడుగడుగునా కల్పిస్తున్న అడ్డంకులను అధిగమిస్తూ ముందుకు సాగల్చి వస్తుంది అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోఎంఎస్ పి ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ టైగర్ జంగయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగా వేయి గొంతులు లక్ష డప్పుల మహబూబ్నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి .కొమ్ము కృష్ణ మాదిగ మాజీ జెడ్పిటిసి శశిరేఖ బాల్ వెయ్యి గొంతులు లక్ష డప్పుల మండల అధ్యక్షులు వంశి ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులుతుడుం కిరణ్ మాదిగ . తాడెం.చిన్న మాదిగ. మూర్తి రవి కానుగుల జంగయ్య.కళాకారులు మానస. రోజా .రవివర్మ. రంగన్న. శరమంద. ఆంజనేయులు. హనుమంతు. సోషల్ మీడియా. శివాజీ. దిలీప్ తేజ. తదితరులు పాల్గొన్నారు.

*ఎస్సీ వర్గీకరణ వల్ల ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు ఎటువంటి ప్రయోజనం ఉండదు.సాటి ఎస్సీలన్న సంగతి మర్చిపోయిన*

## వర్గీకరణ ఉద్యమాలు.స్థానిక ఎస్సీ రిజర్వేషన్ ఉంటేనే ప్రయోజనం



**–బొమ్మెరశ్రీనివాస్ఆరోపణషెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 6 (మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణ సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కార్యాలయం నుండి బుధవారం ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ రాష్ట్రంలో సుమారు సగం భూభాగం వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంత ఎస్సీ,మాల,మాదిగ ఉప కులాలు రాష్ట్రంలో జనాభా లెక్కకు మాత్రమే ఉపయోగపడతాయి తప్ప ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు ప్రయోజనం లేదని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంత స్థానిక ఎస్సీ రిజర్వేషన్ ఉద్యోగం,ఉపాధి,రాజకీయ, కట్టుకున్నఇంటిపై,సాగు భూమిపై ఎటువంటి హక్కు లేని నిరుపేదలు ఏజెన్సీ ప్రాంత ఎస్సీలు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో తీరని అన్యాయం జరిగింది.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం చేసిన వర్గీకరణ మైదాన ప్రాంత ఎస్సీ కులాలకు మాత్రమే ఉపయోగపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మైదాన ప్రాంత ఎస్సీ కులాలు ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు జరిగే అన్యాయాన్ని సాటిఎస్సి కులాలుగా ఏనాడు ప్రస్తావించలేదని ఖండించారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలు ఏ నాడు ఎమ్మెల్యే,ఎంపీ,మంత్రులు కావాలని అడగలేదు ఎస్సీ ఎమ్మెల్యే,మంత్రులు,ఎంపీలకు ఎక్కడ తక్కువ చేసిన ఊరుకోలేదని గుర్తుచేశారు. ఇప్పటికైనా మైదాన ప్రాంత మాల మాదిగ సంఘాలు ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల స్థానిక రిజర్వేషన్లపై ఉద్యమించడానికి ముందుకు రావాలని కోరారు.లేని పక్షంలో అంబేద్కర్ సాధించి పెట్టిన రాజ్యాంగ రిజర్వేషన్ పొందని ఎస్సీ కులాలు ఏజెన్సీ ప్రాంతంలోనే ఉన్నాయని గుర్తు చేశారు. సామాజిక న్యాయానికి సూత్రం చిట్టచివరిన అభివృద్ధిలో వెనుకబడ్డ వారికి చేరినప్పుడు మాత్రమే సమ న్యాయం జరిగినట్లు అని తెలియజేశారు.

## విద్యార్థినులు చదువుల్లో అత్యుత్తమ ప్రతిభను చాటాలి



**–హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి06(మనవార్త ప్రతినిధి)**: విద్యార్థినులు చదువుల్లో అత్యుత్తమ ప్రతిభను చాటాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు.గురువారం సాయంత్రం హనుమకొండ రెడ్డికాలనీలోని తెలంగాణ ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కళాశాల విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికను పరిశీలించారు.వంట సామగ్రి భద్రపరిచిన స్టోర్ రూమ్ ను తనిఖీ చేశారు. భోజనశాలను పరిశీలించి వివరాలను బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పుష్పరాణి ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థినుల విద్యా ప్రగతి, వసతి గృహంలో కల్పిస్తున్న సదుపాయాలు గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.వివిధ కళాశాలలకు ఆర్టీసీ బస్సులలో వెళ్తున్నామని, కళాశాల వసతి గృహం వద్ద ఆర్టీసీ బస్సులు ఆగే విధంగా చూడాలని కలెక్టర్ ను విద్యార్థినులు కోరారు.ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సులు ఆగేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థునులకు మెనూ ప్రకారం అన్ని సదుపాయాలను కల్పించాలన్నారు. వసతి గృహానికి దోమలు రాకుండా మెష్ ను ఏర్పాటు చేయించాలన్నారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు సెస్ ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక..




**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 06 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో శుక్రవారం రోజున ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు స్థానిక ఇల్లంతకుంట లోని వైశ్య భవన్ లో తంగళ్ళపల్లి సేస్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న తంగళ్ళపల్లి ఇల్లంతకుంట మండలం లకు చెందిన సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం వేదికను ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సి జి ఆర్ ఎఫ్) నిజామాబాద్ చైర్ పర్సన్ శ్రీ నారాయణ గారు తెలిపారు ఇట్టి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికకు పైన తెలిపిన మండలంలోని విద్యుత్ వినియోగదారులు హాజరయ్యి వారి యొక్క సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం సభ్యులను చేసుకోవాలని కోరారు.

## మనవార్త దినపత్రిక క్యాలెండరు ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్, భాస్కర్ చారి, ఫిబ్రవరి 6, మనవార్త.**

మనవార్త దినపత్రిక క్యాలెండరు ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరింపజేసిన మనవార్త తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ భాస్కర్ చారి.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ,చాలీ చాలని జీతాలతో జీవనం కొనసాగిస్తున్నారని, కరోనా లాంటి విపత్కర కాలంలో జర్నలిస్ట్ ల సేవలు మరువలేనివని, జర్నలిస్ట్ ల సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మనవార్త తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ బీతోజు భాస్కర్ చారి, పొంగులేటి పర్సనల్ టీమ్ మెంబర్ ఇర్షాద్ ఖాన్,సాగర్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు అల్బెండజోన్ మాత్రలు వాయించాలి




**-డాక్టర్ చందు...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 06(మన వార్త ప్రతినిధి):** నులిపురుగుల నివారణకు అల్బెండజోన్ మాత్రలు వాయించాలని డిప్యూటీ డీ ఏం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు ఉపాధ్యాయులకు సూచించారు. జమ్మికుంట మండల వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమము పై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకి మరియు ప్రభుత్వ,ప్రైవేటు జూనియర్ కళాశాలల అధ్యాపకులకు, గ్రామీన, పట్టణ ఐ సి డి యస్ అంగన్వాడీ టీచర్స్ లను ఆరోగ్య అవగహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా హుజురాబాద్ డిప్యూటీ డీ ఏం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, మండల ఎడ్యుకేషన్ అధికారి హేమలత మరియు ఎంపీఓ మరియు ఎంపీడీఓ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్బంగా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ నులి పురుగుల వలన పిల్లల్లో పోషకాహార లోపం రక్తహీనత, తరచూ కడుపు నొప్పితో బాధ పడడం వంటి ఇబ్బందుల గురించి వివరించారు.నిల్వ చేసిన ఆహార పదార్థాలు, బయటదొరికే తినుబండారాలు, కలుషిత ఆహార పదార్థాలు తినకూడదని తగు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.సరైన పద్ధతిలో చేతుకు కడుగుకొనే పద్ధతులను వివరించారు. 1 నుండి 19 సంవత్సర పిల్లలందరికి ఆల్బెన్డాజోల్ మాత్రలు ఫిబ్రవరి 10 సోమవారం రోజున తప్పకుండా వేహించాలని సూచించారు. 1నుండి 2 సంవత్సరం ల పిల్లలకి సగం మాత్ర, 3నుండి 19 సంవత్సరంల పిల్లలకి 400 యం జి మాత్ర వేయాలని అన్నారు. సోమవారం అందుబాటులో లేని పిల్లలకి ఈ నెల 17న మల్లి వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు , ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ హేమలత, డాక్టర్లు రాజేష్, చందన మరియు హెల్త్ ఎడ్యుకేటర్స్ ప్రతాప్, మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్లు అరుణ, రత్నకుమారి, కుసుమకుమారి అన్ని పాఠశాలల ,కళాశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత....

**జమ్మికుంట, ఫిబ్రవరి 06(మన వార్త ప్రతినిధి):** అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి పై కేసు నమోదు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సీఐ రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం పోలీస్ సిబ్బందితో కలిసి సీఐ గురువారం పెట్రోలింగ్ చెస్తుండగా గోవిందాపూర్ గ్రామానికీ చెందిన కొండు తిరుపతి (50) అనే వ్యక్తి జమ్మికుంట మండలం నాగంపేట గ్రామం నుండి మద్యం కొనుగోలు చేసి గోవిందాపూర్ లోని తన నివాసంలో అధిక ధరలకు విక్రయించడానికి,ఎమ్మెల్సీ ఎన్నికల దృష్టిలో ఉంచుకొని మద్యం అమ్ముతున్నాడాని, లైసెన్స్ లేకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడని తెలుసుకొని,అతనికి పట్టుకుని మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అక్రమ మద్యం విలువ రూ ,5440 వుంటుందని, కొండూ తిరుపతి పై కేసు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు.అనుమతి లేకుండా మద్యాన్ని విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వర్గీకరణను అడ్డుకునే కుట్రలు సాగవు:ఎవనికీ భయపడేది లేదు



**- వారిని లీగల్‌గా ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసు...**
**- ఇప్పటికే ఆలస్యమైంది.. ఇంకా సాగదీసి ఎస్సీలకు అన్యాయం జరగనివ్వను...**
**- శాస్త్రీయంగా స్టడీ చేసి కమిషన్ రిపోర్ట్ ఇచ్చింది...**
**- కమిషన్ నివేదిక ప్రకారం ముందుకెళ్తాం....**

**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్, భాస్కర్ చారి, ఫిబ్రవరి 6, మనవార్త.**

దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ కల నెరవేరుతున్న సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహని, హైదరాబాద్‌లోని తన నివాసంలో(మినిస్టర్స్ క్వార్టర్స్) మాదిగ, మాదిగ ఉప కులాల నాయకులు, ప్రజలు కలిసి మంత్రిని ఘనంగా సన్మానించి, ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వారితో మాట్లాడారు. మాదిగల సమిష్టి కృషి, సమాజంలో అందరికీ సమాన హక్కులు కల్పించాలన్న కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం, సీఎం రేవంత్ రెడ్డి కమిట్‌మెంట్ వల్లే వర్గీకరణ సాధ్యమవుతోంది. వర్గీకరణ కేసు సుప్రీంకోర్టులో దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వర్గీకరణ చేస్తాం అని ఎన్నికలకు ముందే చెప్పాం. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే స్వయంగా చేవెళ్ల డిక్లరేషన్‌లో వర్గీకరణపై ప్రకటన చేశారు. మీ అందరి ఆశీర్వాదంతో 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చాం. అధికారంలోకి వచ్చిన వెంటనే సుప్రీంకోర్టులో టాప్ మోస్ట్ అడ్వకేట్‌ను ప్రభుత్వం తరపున నియమించి, వర్గీకరణకు అనుకూలంగా వాదింపజేశాం. సీఎం సూచనల మేరకు మాదిగ నాయకులు, మేధావుల బృందాన్ని తీసుకుని నేనే పలుమార్లు ఢిల్లీకి వెళ్లి, విచారణ జరుగుతున్న తీరును పర్యవేక్షించాం. దశాబ్ద కాలానికిపైగా పెండింగ్‌లో ఉన్న కేసులో తీర్పు వచ్చేలా చర్యలు తీసుకున్నాం. ఆగస్టు ఒకటిన వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన వెంటనే, సీఎం రేవంత్ రెడ్డితో చర్చించాం. తీర్పు వచ్చిన గంటలోపలే వర్గీకరణకు అనుకూలంగా ముఖ్యమంత్రితో అసెంబ్లీలో ప్రకటన చేయించాం. కోర్టు తీర్పు ప్రకారం వర్గీకరణ చేసేందుకు కేబినెట్ సబ్ కమిటీని నియమించి, వర్గీకరణపై కమిటీ పలు మార్లు బేటి అయి చర్చించాం. చట్టపరమైన సమస్యలు రాకుండా, వన్ మెంబర్ జ్యూడిషల్ కమిషన్ నియమించడం జరిగింది. రిటైర్డ్ జస్టిస్ చైర్మన్‌గా ఉన్న వన్ మ్యాన్ కమిషన్ ఉమ్మడి పది జిల్లాల్లో పర్యటించి, అన్ని కులాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ పరమైన అంశాలపై స్టడీ చేసింది. సుప్రీంకోర్టు చెప్పిన విధంగా ఎంపిరికల్ డేటా ను సేకరించింది. అలాగే, అన్ని వర్గాల నుంచి ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ పద్ధతి ద్వారా రెండు నెలల పాటు వినతులు స్వీకరించింది. సుమారు 8 వేలకుపైగా వినతులను పరిశీలించి, క్రోడీకరించి నివేదిక తయారు చేసింది. ఒక్కరోజు కూడా ఆలస్యం చేయకుండా, కమిషన్ రిపోర్ట్ ఇచ్చిన రోజే కేబినేట్ సబ్ కమిటీ ఆమోదించేలా చర్యలు తీసుకున్నాం. ఆలస్యం కావొద్దు, ఇంకా అన్యాయం జరగొద్దు అని మరునాడే కేబినేట్‌లో కమిషన్ రిపోర్ట్‌ను ఆమోదింపజేసుకున్నాం. క్రిమిలేయర్ పెట్టాలన్న కమిషన్ రికమండేషన్‌ను రిజెక్ట్ చేశాం. జనాభా, ఎంపిరికల్ డేటా విద్య, ఉద్యోగ రంగాలలో వారి అసమానతల ఆధారంగా మొత్తం 59 కులాలను మూడు గ్రూపులుగా కమిషన్ వర్గీకరించింది. సమాజంలో అందరికీ సమాన హక్కులు, సమన్యాయం దక్కాలన్నదే కాంగ్రెస్ పార్టీ కమిట్‌మెంట్. ఆ కమిట్‌మెంట్‌తోనే సీఎం రేవంత్ రెడ్డి, ఆయన నాయకత్వంలోని మా ప్రభుత్వం ముందుకెళ్తున్నది. మాదిగలు ఇంకా దప్పులు కొట్టేకాన్నే ఆగిపోవద్దు. కంప్యూటర్లు పట్టి కోడింగ్ కొట్టాలే. అమెరికా పోవాలె. ఆఫీసర్లు కావాలె. వ్యాపారాలు చేయాలే. ఆత్మగౌరవంతో బతకాలె నే నా ఉద్దేశం ముఖ్య మంత్రి మా పార్టీ ఆకాంక్ష అని పేర్కొన్నారు.

## కనీస జాగ్రత్తలు తీసుకోని అధికారులు...



**-ప్రమాదం జరుగుతే బాధ్యులెవరు..**
**-భక్తులకు శాపమా వరమా..**


**వేములవాడ, ఫిబ్రవరి6(మన వార్త ప్రతినిధి జయరపు శ్రీధర్)** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని బద్ది పోచమ్మ ఆలయం దగ్గర నూతన ఆలయ నిర్మాణం జరుగుతున్నది. గృహ నివాసాల మధ్యలో ఉన్నటువంటి ఈ ఆలయ నిర్మాణం చుట్టూ ఎటువంటి సేఫ్టీ లేకుండా జరుగుతున్నది.నిత్యం వేలాది మంది భక్తులు ఈ బద్ది పోచమ్మ ఆలయం దగ్గరికి వస్తుంటారు .ఈ తీసిన గుంతలలో ఎవరైనా పడితే గాయాల పాలైతే దీనికి ఎవరు బాధ్యులు .దీనికి ఆలయ అధికారుల లేదా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా?ఎవరు కారణమైతే నేమి ప్రదేశం చుట్టూ సేఫ్టీ నిర్మించాలని భక్తుల ఆవేదన.

## విశ్వక్ సేన్ లైలా ట్రైలర్ రిలీజ్ పువ్వు లేదు కాయ ఉందంటూ డబుల్ మీనింగ్ డైలాగ్స్




టాలీవుడ్ స్టార్ హీరో విశ్వక్ సేన్ హీరోగా నటించిన లైలా సినిమా ట్రైలర్ రిలీజ్ అయ్యింది. ఈ సినిమాకి తెలుగు డైరెక్టర్ రామ్ నారాయణ్ దర్శకత్వం వహించగా ప్రముఖ సినీ నిర్మాత సాహూ గారపాటి నిర్మించాడు.ఇప్పుడు ఈ ట్రైలర్ విశేషాలేంటో చూసేద్దాం.హీరో విశ్వక్ సేన్ సోను అనే యువకుడిపాత్రలో నటించినట్లు తెలుస్తోంది. సోను అనుకోకుండా తన ఏరియా ఎమ్మెల్యే తో గొడవపడి తప్పించుకుని తిరుగుతుంటాడు. దీంతో పోలీసులు, ఎమ్మెల్యే మనుషులు సోను కోసం వెతుకుతూ ఉంటారు. వీరిలో నుంచి తప్పించుకునేందుకు సోను లేడీ గెటప్ వేసుకుని తిరుగుతుంటాడు. స్టోరీ లైన్ ఇంట్రెస్టింగ్ ఉంది. అలాగే మేకింగ్ కూడా బాగుంది. ముఖ్యంగా ఈ సినిమాలో ఎక్కువగా డబుల్ మీనింగ్ డైలాగులు ఉండటంతో యూయూత్ కి బాగానే కనెక్ట్ అవుతుందని చెప్పవచ్చు.ముఖ్యంగా కొన్ని సన్నివేశాల్లో జెండర్ ని ఉద్దేశిస్తూ పువ్వు లేదు కాయ ఉందంటూ చెప్పే డైలాగ్స్, లేడీ గెటప్ లో సోను విలన్ తో ప్రేమలో పడటం ఇవన్నీ కూడా సినిమాపై ఆసక్తిని పెంచాయి. వెటరన్ హీరో పృథ్వీ రాజ్, అభిమన్యు సింగ్, రవి మరియా, నాగినీడు, హర్ష వర్ధన్ తదితరులకి డైలాగ్స్ తక్కువగా ఉన్నప్పటికీ ఫర్వాలేదనిపించారు. హీరోయిన్ ఆకాంక్ష శర్మ మాత్రం గ్లామర్ ట్రీట్ ఇచ్చిందనై చెప్పవచ్చు. ఓవరాల్ గా ట్రైలర్ తో అంచనాలు పెంచిన విశ్వక్ సేన్ థియేటర్స్ లో ఆకట్టుకుంటాడో చూడాలి. ఈ సినిమా ప్రేమికుల దినోత్సవం రోజున ఫిబ్రవరి 14న రిలీజ్ కానుంది.

## డిజిటల్ పార్ట్‌నర్ ని లాక్ చేసిన 'విడాముయార్చి'




త మిళ స్టార్ హీరో అజిత్ యొక్క కొత్త చిత్రం 'విడామయుర్చి' ఈరోజు విడుదలై మిశ్రమ సమీక్షలను అందుకుంది. ఈ చిత్రం అదే సమయంలో తెలుగు వెర్షన్ 'పట్టుదల' అనే టైటిల్ తో విడుదల చేయబడింది.ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను మాజిజ్ తిరుమెని దర్శకత్వం వహించారు. ఈ చిత్రం యొక్క హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది మరియు హక్కులను పొందటానికి భారీ మొత్తాన్ని ఖర్చు చేశారు అని సమాచారం. ఈ చిత్రంలో అజిత్ కి జోడిగా త్రిష నటించింది. రెజీనా కసాండ్రా, ఆరవ్, శ్రవణ్, నిఖిల్ నాయర్ మరియు ఇతరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. లైకా ప్రొడక్షన్స్‌పై ఎ. సుభాస్కరన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్, ఓం ప్రకాష్ మరియు .శ్రీకాంత్ సంగీతం, సినిమాటోగ్రఫీ మరియు ఎడిటింగ్‌ను నిర్వహించారు.